ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్

జిల్లా కార్యాలయం, మారుతినగర్, వై.యస్.ఆర్. జిల్లా

రేఫరన్స్ నెం.PDS.2/Movt./St-II/2020-21, తేది:16.08.2020

## టెండర్ ప్రకటన

2020-21 సంవత్సరమునకు అనగా టెండరు ఖరారు అయిన తేది నుండి 31.12.2020 వరకు ప్రజా పంపిణి వ్యవస్థ క్రింద ఫ్లాట్ రేట్ పద్దతిన **రెండవ దశ (స్టేజి-II)** టెండరు కొరకు దిగువ తెలిపిన పదునైదు (15) మండల స్టాకు పాయింట్ల / బఫర్ గోదాములు నుండి ఆ మండలము మరియు దానికి అనుబంధించిన మండలములలో గల చౌక దుకాణములకు/ గ్రామ సచివాలయములకు/ ప్రభుత్వం వారు సమయానుకూలముగా సూచించిన ఇతర కౌంటర్లకు పరిమాణముతో/దూరంతో నిమిత్తం లేకుండా నిత్యావసర వస్తువులు రవాణా చేయుటకు గాను సీల్డ్ టెండర్లు కోరడమైనది. మండల స్టాకు పాయింట్లు: 1.కడప, 2.ఎర్రగుంట్ల, 3.లక్కిరెడ్డిపల్లి, 4.రాయచోటి, 5.చిన్నమండెం, 6.రాజంపేట, 7.కోడూరు, 8.ఒంటిమిట్ట, 9.సిద్దవటం, 10.జమ్మలమడుగు, 11.ప్రొద్దుటూరు, 12.మైదుకూరు, 13.ముద్దనూరు, 14.పులివెందుల, 15.వేంపల్లి.

ప్రతి నెల రెగ్యులర్ గా అమలు జరుపుతున్న పథకముల యొక్క మండల వారీ తద్వారా స్టాక్ పాయింట్ వారి ఆహార ధాన్యముల కేటాయింపుల పరిమాణములను పరిగణలోనికి తీసుకొని వై.యస్.ఆర్. జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న 15 స్టాక్ పాయింట్లకు ధరావత్తు, నగదు సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద తెలుపబడిన విధముగా మూడు రకాలుగా వర్గీకరించబడినవి.

| **గ్రూప్ 'ఎ' 500 మెట్రిక్ టన్నుల** వరకు కేటాయింపులు గల మండలస్థాయి నిల్వ కేంద్రములు మరియు మండలములు | | |
|---|---|---|
| ఎర్రగుంట్ల (ఎర్రగుంట్ల & వీరపునాయునిపల్లి), చిన్నమండెం (చిన్నమండెం & సంబేపల్లి), ఒంటిమిట్ట (ఒంటిమిట్ట & నందలూరు), సిద్దవటం (సిద్దవటం & అట్లూరు), ముద్దనూరు (ముద్దనూరు & కొండాపురం) మరియు వేంపల్లి (వేంపల్లి & చక్రాయపేట) | ధరావతు - 50,000/- | సెక్యూరిటీ డిపాజిట్ 3,25,000/- |

| | | |
|---|---|---|
| **గ్రూప్ 'బి' 501 మెట్రిక్ టన్నుల నుండి 800 మెట్రిక్ టన్నుల** వరకు కేటాయింపులు గల మండలస్థాయి నిల్వ కేంద్రములు మరియు మండలములు | | |
| లక్కిరెడ్డిపల్లి (లక్కిరెడ్డిపల్లి, గాలివీడు & రామాపురం), జమ్మలమడుగు(జమ్మలమడుగు, మైలవరం & పెద్దముడియం), మరియు మైదుకూరు (మైదుకూరు & దువ్వూరు). | ధరావతు - 75,000/- | సెక్యూరిటీ డిపాజిట్ 4,00,000/- |
| **గ్రూప్ 'సి' 800 మెట్రిక్ టన్నులు ఆ పైన** కేటాయింపులు గల మండలస్థాయి నిల్వ కేంద్రములు మరియు మండలములు | | |
| కడప (కడప, చింతకొమ్మదిన్నె & పెండ్లిమర్రి), రాయచోటి (రాయచోటి, టి.సుండుపల్లి & వీరబల్లి), రాజంపేట (రాజంపేట, పెనగలూరు & పుల్లంపేట), కోడూరు(కోడూరు, చిట్వేలి & ఓబులవారిపల్లి), ప్రొద్దుటూరు (ప్రొద్దటూరు, చాపాడు & రాజుపాలెం) మరియు పులివెందుల (పులివెందుల, వేముల, లింగాల, తొండూరు & సింహాద్రిపురం) | ధరావతు - 1,00,000/- | సెక్యూరిటీ డిపాజిట్ 6,00,000/- |

01) టెండరుదారుడు ఆహార ధాన్యాల రవాణా యందు ఒక సంవత్సరం అనుభవము కలిగి వుండి, ఎదేని సంబందిత పబ్లిక్ సెక్టార్ పరిదిలోని సంస్థ/ ప్రభుత్వ శాఖ/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ నుండి అనుభవ పత్రము సమర్పించవలయును. ప్రభుత్వ సంస్థల విషయములో అనుభవ పత్రము నుండి మినహాయింపు ఇవ్వడమైనది.

02) టెండరుదారు ఏదైన భాగస్వామ్యపు సంస్థ అయినచో ఈ టెండరు కాంట్రాక్టు సంతృప్తికరంగా పూర్తి అయ్యేంతవరకు మీ భాగస్వామ్యపు వోప్పందాన్ని తిరిగి మార్చుకోవలసిన యెడల లికితపుర్వతంగా పౌర సరఫరాల సంస్థ ద్వార

అనుమతి పొందవలసి వుంటుంది. ఇందుకు అనుగుణంగా అఫిడవిట్ ను టెండరు ఫారంతో పాటి తప్పక సమర్పించవలెను.

03) ప్రతి మండల స్థాయి నిల్వ కేంద్రమునకు (ఎమ్.ఎల్.ఎస్. పాయింట్) విడివిడిగా టెండరు దాఖలు చేయవలెను.

04) ప్రతి టెండరుతో పాటు ఆయా మండలస్థాయి నిల్వ కేంద్రము నుండి రవాణా చేయాల్సిన సరుకుల పరిమాణములు అనుసరించి పైన తెలిపిన విధముగా ధరావత్తు మొత్తము జిల్లా మేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, వై.యస్.ఆర్. జిల్లా కడప పేరున, కడపలో చెల్లునట్లు ఏదైనా షెడ్యూలు జాతీయ బ్యాంకు పైన తీసిన అకౌంటు పేయి డ్రాఫ్ట్ రూపంలో జతపరచవలెను. చెక్కు జతపరచనిచో అట్టి టెండర్లు అంగీకరించబడవు. సహకార సంస్థలు కూడా ధరావత్తు మొత్తములు డిమాండు డ్రాఫ్ట్ రూపంలో తమ టెండరుకు జత చేసి పంపవలెను. గెలుపొందిన టెండరు దారులు ధరావత్తును నగదు సెక్యూరిటీ డిపాజిట్ గా సర్దుబాటు చేయబడును. గెలుపొందిన టెండరు దారులతో అగ్రిమెంటు అయ్యేంతవరకు గెలుపొందని టెండరుదారుల ధరావత్తు వాపసు చేయబడవు.

05) టెండరు ఫారము నియమ నిబంధనలు మరియు అగ్రిమెంటు నమూనాలు రూ. 5,000/- (అక్షరాల: అయిదువేల రూపాయలు) జిల్లా మేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, వై.యస్.ఆర్.జిల్లా, కడప పేరున డిమాండు డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి తేది: 24.08.2020 సాయంత్రం 5:00 గంల వరకు జిల్లా మేనేజరు వారి కార్యాలయం నుండి పొందవచ్చును

06) సీల్డు టెండరును జిల్లా మేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్ కడప వారి కార్యాలయములో 25.08.2020 మధ్యాహ్నం 1:00 గం!!ల లోపు స్వయంగా దాఖలు చేయవలెను. ఒకవేళ ఆ తేదీన సెలవు దినంగా ప్రకటించినచో టెండర్లు మరుసటి పని దినమున అదే నిర్ణీత సమయంలో దాఖలు పరచవలెను.

07) టెక్నికల్ టెండర్లు 25.08.2020 తేదీ, సాయంత్రం 3:00 గం!! లకు జాయింట్ కలెక్టరు వారి కార్యాలయములో కడప నందు తెరువబడును. ఒకవేళ ఆ తేదీన సెలవు ప్రకటించినచో టెండర్లు మరుసటి పనిదినమున అదే నిర్ణీత సమయమునకు తెరువబడును. టెక్నికల్ టెండర్లలో అర్హత పొందిన వారికి ఫైనాన్సియల్ టెండర్లు 26.08.2020 ఉదయం 11:00 గం!! లకు జాయింట్ కలెక్టరు వారి కార్యాలయములో తెరువబడును.

08) టెండరు నమోదు చేసిన రేట్లను పరిశీలించిన పిదప టెండరు కమిటీ అవసరమని భావించినచో వెంటనే గాని, లేక మరుసటి రోజున గానీ, టెండరులో తక్కువ రేటును నమోదు చేసిన ఒక్కరిని (ఎల్1) టెండర్లలో తక్కువ రేటు ఇంకనూ తగ్గించు నిమిత్తం సంప్రదింపులు జరుపబడును.

09) టెండరు ఫారముతో పాటు యూనిట్ రేటు జతపరచడమైనది కావున నిర్ణయించిన యూనిట్ రేటు కన్నా టెండరు రేటు తక్కువగా కోట్ చేయరాదు. తక్కువ రేటు కోట్ చేసిన యెడల అట్టి టెండరుదారులను అనర్హులుగా పరిగణించబడుదురు.

10) a) 500 మెట్రిక్ టన్నుల వరకు టెండరుదారునకు రెండు (2) సొంత వాహనములు (మొత్తం 20 టన్నుల సామర్థ్యం గలవి) కలిగి ఉండవలెను.

b) 800 మెట్రిక్ టన్నుల వరకు టెండరుదారునకు మూడు (3) సొంత వాహనములు (మొత్తం 30 టన్నుల సామర్థ్యం గలవి) కలిగి ఉండవలెను

c) 800 మెట్రిక్ టన్నులకు పైబడిన టెండరుదారునకు మూడు (3) సొంత వాహనములు మరియు మూడు (3) అద్దె వాహనములు (మొత్తం 60 టన్నుల సామర్థ్యం గలవి ) కలిగి ఉండవలెను.

11) ఒక మండల స్టాకు పాయింటుకు మించి దాకలు చేయు టెండరు దారు విడి విడిగా వాహనములను చుపవలెను. ఒక మండల స్టాకు పాయింటు యందు చూపిన వాహనములను ఇంకొక స్టాకు పాయింటు టెండరులో చూపరాదు, అట్లు చూపించిన యెడల అట్టి టెండరు దారుయొక్క అన్ని టెండర్లను తిరస్కరించబడును.

12) టెండరు యందు దాఖలు చేయు వాహనముల యొక్క వయసు 15 సంవత్సరములు మించి ఉండరాదు అనగా జనవరి 2006కు ముందు మోడల్ వాహనములు అనుమతించబడవు.

13) స్వంత వాహనములు ఉండునట్లు నిరూపణకు ఆర్.సి. బుక్ నకలు, ట్యాక్స్ మరియు ఇన్స్యూరెన్సు కాపీలు మరియు అద్దె వాహనములు విషయంలో అద్దె అగ్రిమెంటు జుడీషియల్ స్టాంప్ పేపరు పైన సంవత్సర కాలమునకు మరియు ఆర్.సి. బుక్ నకలు, టాక్స్ మరియు ఇన్స్యూరెన్సు కాపీలు టెక్నికల్ టెండరు ఫారముతో పాటు జతపరచవలెను మరియు పాన్ కార్డు నకలు జతపరచవలెను. టెండర్లు తెరువబడు రోజు పై తెలిపిన సంబంధిత పత్రము ఒరిజినల్ ను పరిశీలన నిమిత్తము తీసుకొనిరావలయును. మరియు మీరు జతపరచిన పత్రములలో ఏదేని తేడాలున్న టెండరు అంగీకరించబడదు.

14) ప్రతి టెండరు దారుడు పోలీసు/ పౌర సరఫరాల విజిలెన్స్ విభాగముచే ప్రస్తుతం మరియు గతంలో కాని ఎటువంటి నేరచెరిత్ర లేనట్లు అఫిడవిట్ దాఖలు చేయవలెను. ఆ అఫిడవిట్ యందు టెండరు దారుడు మునుపు ఎన్నడు టెండరులో పాల్గొనుటకు బహిష్కృతుడై వుండకూడదు. పై విషయములలో ఎటువంటి తప్పుడు మరియు మోసపూరిత సమాచారం సమర్పించినట్లయితే చట్టపరమైన చెర్యలు తేసుకోబడును. అఫిడవిట్ విధిగా రూ.100/- విలువ గల స్టాంప్ పేపర్ పై సమర్పించవలెను.

15) టెండరుదారు తన చిరునామా నిరూపణ కొరకు తన టెలిఫోను బిల్/ పాస్పోర్ట్ నకలు/ కరంటు బిల్లు/ వోటర్ ఐడి లలో ఏదైనా ఒకటి సమర్పించవలెను.

16) టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు జి.పి.ఎస్. సిస్టమ్ కు సంబంధించిన అన్ని ఖర్చులు మరియు నెలసరి అద్దెలు వారే భరించవలెను.

17) ఎటువంటి కారణములు చూపకుండా మరియు ఏ విధమైన నోటీసు ఇవ్వకుండా ఏ ఒక్కటి అయినా లేదా అన్ని టెండర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు జాయింట్ కలెక్టరు మరియు అధికార రీత్యా ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, వైయస్ఆర్ జిల్లా వారు సర్వ హక్కులు కలిగివున్నారు. ఈ విషయంలో జాయింట్ కలెక్టరు మరియు అధికార రీత్యా ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, వైయస్ఆర్ జిల్లా వారిదే తుది నిర్ణయం మరియు టెండరు దారులు అందుకు భాధ్యులై ఉండవలెను.

ప్రతి టెండరుదారుడు పైన తెలుపబడిన వివరములతో పాటు విధిగా ఇంగ్లీషులో ముద్రించిన టెండరు షెడ్యులును క్షుణ్ణంగా పరిశిలించి టెండరు దాఖలు చేయవలెను.

పి. పద్మ
జిల్లా మేనెజరు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ
వై.యస్.ఆర్. జిల్లా, కడప.

16/08/2020